క్లుప్తంగా

మేలు చేసిన నేతను ఆశీర్వదించండి

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు శ్రీనివాస్, వనిత



పోతవరంలో ఎన్నికల నిర్వహిస్తున్న హోం మంత్రి తానేటి వనిత, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్

నల్లజర్ల: మండలంలోని పోతవరం, సుభద్ర పాలెం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ రాజమహేంద్ర వరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి, హోం మంత్రి తానేటి వనిత శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రచార వాహనంపై సాగిన అభ్యర్థులలిద్దరికీ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా హోం మంత్రి వనిత మాట్లాడుతూ మీ ఆడప డుచుగా మీ ముందుకు వచ్చానన్నారు. ఫ్యాను గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరిందన్నారు. మీ కుటుంబానికి మంచి జరిగింది అంటేనే తమకు ఓట్లు వేయాలని ధైర్యంగా చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒక్కరేనన్నారు. ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ గగ్గర శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు కారుమంచి రమేష్, పెండ్యాల హరే రామకృష్ణ, జెడ్పీటీసీ సభ్యురాలు ముప్పిడి లక్ష్మి, సర్పంచ్ నూతికుర్తి లక్ష్మణరావు, ఎంపీటీసీలు పాపా నాగేశ్వర రావు, చిడిపి చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నల్లజర్ల: స్థానిక 132 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం శనివారం అన్ని గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్తు సరఫరా వేళల్లో మార్పులు చేసినట్టు ట్రాన్స్‌కో నిడదవోలు ఈఈ బి.వీరభద్రరావు శుక్రవారం తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, తిరిగి రాత్రి 11 నుంచి 12 గంటల వరకూ సరఫరా ఉంటుందన్నారు. అలాగే ఉదయం 11 గంటల వరకు సింగిల్ ఫేస్ విద్యుత్తు సరఫరా ఉంటుందన్నారు.

నేడు ద్వారకాతిరుమల మండలంలో వనిత ఎన్నికల ప్రచారం

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి తానేటి వనిత ద్వారకాతిరుమల మండలంలోని తిరుమలంపాలెం, తిమ్మాపురం, రాజుపాలెం, మారంపల్లి, దొరసానిపాడు గ్రామాల్లో శనివారం సాయంత్రం మూడు నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసుబాబు తెలిపారు.

సత్తా చాటిన గురుకుల బాలికలు

- ఫస్టియర్‌లో 94.8, సెకండియర్‌లో 86 శాతం ఉత్తీర్ణత
- మెరుగైన ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

కొవ్వూరు: ఇంటర్ మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండలంలోని కుమారదేవం ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు. ఫస్టియర్‌లో 77 మందికి 73 మంది (94.8 శాతం) ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 79 మందికి 68 మంది (86 శాతం) ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ పి.సుజాత తెలిపారు. అత్యధికంగా సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కూనపాము వర్షిణి 932, మెల్ల సన్నీకుమారి 928 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో పనసగంటి పింకి 925, ఎసిచర్ల బాలవాణి 916 మార్కులు సాధించినట్టు తెలిపారు.

కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలురు) ఫస్టియర్‌లో 213 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా, 99 మంది (46 శాతం) మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. సెకండియర్‌లో 228 మంది పరీక్ష రాయగా వారిలో 132 మంది (58 శాతం) పాసయ్యారు. అత్యధికంగా ఈ కళాశాల ఎంపీసీ విద్యార్థి బచ్చు జస్పర్ మణికుమార్ 954 మార్కులు, బైపీసీ విద్యార్థిని షావకారు శృతి 924 మార్కులు సాధించారు. ఇక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుంచి సెకండియర్‌లో 70 మంది పరీక్షలకు హాజరవగా, వారిలో 45 మంది (64 శాతం) ఉత్తీర్ణత సాధించారు. వారిలో పశివేదలకు చెందిన జి.బాల అనే విద్యార్థిని ఎంపీసీ గ్రూపులో అత్యధికంగా 956 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎంపీసీ నుంచి ఎల్.రుచిత 950 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.

దేవరపల్లి: మండలంలోని యర్నగూడెం, దేవరపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలల నుంచి 21 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 20 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో 100 శాతం, సీఈసీలో 100 శాతం, బైపీసీలో 80 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓలు ఎం.తిరుమలదాస్, కేఆర్ఎస్‌వీవీ అప్పారావు శుక్రవారం తెలిపారు.

పూర్ణిమకు 965 మార్కులు

నల్లజర్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విద్యార్థిని తుంపాల పూర్ణిమ 965 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ కోమలి చిత్ర తెలిపారు.

ఉండ్రాజవరం: స్థానిక జెడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్ మీడియట్ ఫస్టియర్ పరీక్షల్లో సాధించిన ఫలితాలిలా ఉన్నాయి. ఫస్టియర్ పరీక్షలకు 13 మంది హాజరవగా ఏడుగురు (54 శాతం)ఉత్తీర్ణత సాధించినట్టు హెచ్ఎం కె. మాణిక్యాలరావు తెలిపారు. సీఈసీ గ్రూపులో 10 మందికి 6 గురు, ఎంపీసీ గ్రూపులో ముగ్గురికి ఒక్కరు ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. సీఈసీలో గున్నెపల్లి తన్విక 500 మార్కులకు 371 (74 శాతం) మార్కులు సాధించి గ్రూపులో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఎంపీసీలో ఎంబీడీ శిరీష 470 మార్కులకు 405 (86 శాతం) మార్కులు సాధించి గ్రూపులో ప్రథమ స్థానం సాధించిందన్నారు.

తాళ్లపూడి: వేగేశ్వరపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల సెకండియర్ ఎంపీసీ విద్యార్థిని కె.లీలావతి 875 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలిచినట్టు ప్రిన్సిపాల్ జి.శ్రీనివాస్ తెలిపారు. ఫస్టియర్ పరీక్షలకు 74 మంది హాజరు కాగా 33 మంది (45 శాతం), సెకండియర్ పరీక్షలకు 35 మంది హాజరవగా 25 మంది (72 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

చాగల్లు: ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో చాగల్లు ఎస్‌వీఆర్‌కే ప్రభుత్వ జూనియర్ కళాశాల 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ పావని తెలిపారు. ఫస్టియర్‌లో 74 మంది విద్యార్థులకు 30 మంది (40.5 శాతం) ఉత్తీర్ణులయ్యారు. అత్యధికంగా ఎంపీసీలో వెంద్ర పుష్పలక్ష్మి 411, సీఈసీలో ఎ.ధానేశ్వరి 429 మార్కులు పొందారు. సెకండియర్ పరీక్షలకు 50 మంది హాజరు కాగా 38 మంది పాసయ్యారు. అత్యధికంగా బైపీసీలో ఎండీ ఆయోషా సిద్ధిక్ 949, ఎంపీసీలో వీరవల్లి దుర్గ 943, సీఈసీలో ఎ. మహిమ దర్శిని 825, హెచ్ఈసీలో సీహెచ్ సువర్ణరాజు 744 మార్కులు సాధించారు.



జి.బాల (ఎంపీసీ-956 మార్కులు)



బచ్చు జస్పర్ మణికుమార్ (ఎంపీసీ- 954 మార్కులు)



ఎల్.రుచిత (ఎంపీసీ-950 మార్కులు)



తుంపాల పూర్ణిమ (ఎంపీసీ-965 మార్కులు)



గున్నెపల్లి తన్విక (సీఈసీ 371 మార్కులు)



ఎంబీడీ శిరీష (ఎంపీసీ 405 మార్కులు)



కె.లీలావతి (ఎంపీసీ-875 మార్కులు)



ఎండీ ఆయోషా సిద్ధిక్ (బైపీసీ-949)



వీరవల్లి దుర్గ (ఎంపీసీ-943)

అభివృద్ధిని చూసి మరో అవకాశం ఇవ్వండి

ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు



కంసాలిపాలెం ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లోనూ ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి, మరోసారి వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకు రావాలని వైఎస్సార్ సీపీ నిడదవోలు ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు కోరారు. మండలంలోని కంసాలిపాలెం, రావిమెట్ల గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానికులు శ్రీనివాస్ నాయుడికి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలంతా మద్దతు పలకాలన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను భారీ మెజార్టీలతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు, జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, జేసీఎస్ మండల కన్వీనర్ వెలగన పోలయ్య, సర్పంచ్ కొండపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు మలిశెట్టి వీరప్రసాద్, సొసైటీ అధ్యక్షుడు యాళ్ల రామారావు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలో భూపతి ప్రచారం

నిడదవోలు: స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్‌నాయుడు, రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్‌లకు మద్దతుగా మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ శుక్రవారం సాయంత్రం పట్టణంలోని 21వ వార్డులో ఎన్నికల ప్రచారం చేశారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అభ్యర్థులిద్దరినీ అఖండ మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ఓటర్లను అభ్యర్థించారు. పలువురు ఆయన వెంట ప్రచారంలో పాల్గొన్నారు.

రెండుచోట్ల వరుణ్‌సాయి ప్రచారం

నిడదవోలు/ పెరవలి: ఎమ్మెల్యే అభ్యర్థి జి.శ్రీనివాస్ నాయుడికి మద్దతుగా ఆయన కుమారుడు వరుణ్ సాయి శుక్రవారం పట్టణంలోని 4వ వార్డులోను, పెరవలి మండలం కానూరులోను ఎన్నికల ప్రచారం చేశారు. ఆయన ఇంటింటికీ వెళ్లి నిజా యితీ పరుడైన తన తండ్రికి ఎమ్మెల్యేగా మరో అవకాశం ఇవ్వాలని కోరారు. రెండుచోట్లా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.

పథకాలు అందాలంటే జగనే రావాలి

- వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు
- చాగల్లులో ఇంటింటా ఎన్నికల ప్రచారం



చాగల్లు ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు, నాయకులు

చాగల్లు: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే అది సాధ్యమని వైఎస్సార్ సీపీ కొవ్వూరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. ప్రజాశీర్వాదం పేరుతో శుక్రవారం ఆయన చాగల్లులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలసి వెంకట్రావు ఇంటింటికీ వెళ్లి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యలపై ఆరా తీశారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా జగనన్న మెరుగైన పాలన అందిస్తున్నామన్నారు. ప్రచారంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, ఎంపీపీ మట్టా వీరాస్వామి, వైస్ ఎంపీపీ జుజ్జవరపు రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్ష, అధ్యక్షులు జుట్టా కొండలరావు, చెల్లింకుల దుర్గామల్లేశ్వర రావు, సుంకర సత్యనారాయణ, ఎంపీటీసీ సానబోయిన అర్జునరావు, బొర్రా రజనీ ప్రసాద్, జాలెం వెంకట్రావు, బొర్రా కృష్ణారావు, గెడ్డం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ఏకేఆర్జీ విద్యార్థులు



దేవీశ్రీవాణి, సూర్యప్రకాష్‌లను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ చావా గోఖుల్

నల్లజర్ల: శుక్రవారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్టు నల్లజర్ల ఏకేఆర్జీ కళాశాల చైర్మన్ చావా గోఖుల్ తెలిపారు. అత్యధికంగా సెకండియర్ బైపీసీలో ఎన్.దేవిశ్రీవాణి 988, ఎంపీసీలో ఎం.సూర్యప్రకాష్ 987 మార్కులు సాధించారన్నారు. ఫస్టియర్‌లో ఎం.జాహ్నవి (ఎంపీసీ)460, ఆర్.గౌరీనందిని (బైపీసీ)419, కె.వాణి (సీఈసీ)444, లీలం సత్యనారాయణ (సీఎస్ఈ) 459 మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ ఎ.వీరభద్రరావు వివరించారు. ఫస్టియర్‌లో 400కు పైగా మార్కులు సాధించిన వారిలో 51 మంది, సెకండియర్‌లో 900కు పైగా మార్కులు సాధించిన వారిలో 49 మంది ఉన్నారు. 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు.

ఎస్ఆర్‌కే, కేఎస్ఆర్ కళాశాలకు 75 శాతానికి పైగా ఉత్తీర్ణత



ఎస్‌కే సుజిత్



సమీర



పల్లవి

నల్లజర్ల: ఇంటర్ పరీక్ష ఫలితాల్లో నల్లజర్లలోని ఎస్ఆర్‌కే, కేఎస్ఆర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్టు ఆ కళాశాల చైర్మన్ కంఠమణి వసుంధరాదేవి తెలిపారు. ఫస్టియర్‌లో 79.19 శాతం, సెకండియర్‌లో 75.21 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు వివరించారు. సెకండియర్ ఎంపీసీలో 969 మార్కులతో ఎస్‌కే సుజీత్, ఫస్టియర్ ఎంపీసీలో 447 మార్కులతో వి.సమీర, ఫస్టియర్ బైపీసీలో 423 మార్కులతో ఆర్.పల్లవి కళాశాలలో ప్రథమ స్థానం సాధించినట్టు ప్రిన్సిపాల్ కండెపు సుబ్రహ్మణ్యం తెలిపారు.

దూబచర్ల ఎలైట్ కళాశాల 94 శాతం ఉత్తీర్ణత



ఆశాశ్రీ



లహరి



అలేఖ్య



దుర్గాభవానీ

నల్లజర్ల: దూబచర్ల ఎలైట్ కళాశాల విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ కలగర శ్రీలక్ష్మి తెలిపారు. బి.ఆశాశ్రీ 464 మార్కులతో ఫస్టియర్‌లో మండలంలో ప్రథమ స్థానం సాధించినట్టు చెప్పారు. సెకండియర్ ఎంపీసీలో సీహెచ్ఎస్ అలేఖ్య 986 మార్కులతో మండలంలో ద్వితీయ స్థానం సాధించిందన్నారు. ఫస్టియర్‌లో అత్యధికంగా లహరి 461,రత్నలాలస 459 మార్కులు పొందారన్నారు. సెకండియర్‌లో సత్యదుర్గ 980, బైపీసీలో ఎస్.సాయిదుర్గా భవాని 972 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానం సాధించినట్టు చెప్పారు. సెకండియర్‌లో శృతి 969, సీఎస్ఈలో ఎం.రీహార్స్ బాబు 961, సీఈసీలో డి.లక్ష్మీ నాగదుర్గ 941 మార్కులు సాధిచారన్నారు.

ఇంటర్ ఫలితాల్లో 'వికాస్' విద్యార్థుల ప్రతిభ



సమిశ్రగూడెంలో అత్యధిక మార్కులు సాధించిన వికాస్ విద్యార్థులు

నిడదవోలు రూరల్: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో సమిశ్రగూడెం వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి అత్యుత్తమ మార్కులు సాధించినట్టు ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ శుక్రవారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో నిడదవోలు టౌన్ ఫస్ట్ పి.వరుణ్‌కుమార్ (988), ఎ. శ్రీదివ్యలిల్లీ (988) మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో బొల్లా అంజన (463), షేక్ మున్నీషా (463), షేక్ అమీర్ (463) మార్కులు సాధించగా, సీనియర్ ఇంటర్ సీఈసీలో ఎ.చంద్రకళ (962) మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. సీనియర్ ఇంటర్‌లో 980 మార్కులు పైన సాధించిన వారు నలుగురు విద్యార్థులుండగా, జూనియర్ ఇంటర్‌లో 460 మార్కులు పైన సాధించిన వారు ముగ్గురు విద్యార్థులున్నారు.

'అన్నపూర్ణ' లో అత్యుత్తమ ఫలితాలు



ఎం.ప్రణతి (ఎంపీసీ-982 మార్కులు)



ఎం.భవ్య అనూష (ఎంపీసీ-977 మార్కులు)



కె.దుర్గా తేజశ్రీ (సీఈసీ -961 మార్కులు)



వి.శృతి (సీఈసీ 470 మార్కులు) జూనియర్ ఇంటర్

ఉండ్రాజవరం: ఈ ఏడాది ఇంటర్ పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని వేలివెన్ను గ్రామంలోని అన్నపూర్ణ విద్యాసంస్థల డైరక్టర్ నందిగం భాస్కరరామయ్య శుక్రవారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను ఎం.ప్రణతి 982, ఎం.భవ్య అనూష 977, బి.శ్రీసత్య అభినయ 974, జి.శ్రీలావణ్య 974, పి.హేమలత 973 మార్కులు సాధించారన్నారు. ఇక సీనియర్ ఇంటర్ సీఈసీలో 1000 మార్కులకు కె.దుర్గా తేజశ్రీ 961, డీఎస్‌లక్ష్మీ గణపతి 938, జేవీ వరహాల రాజు 936 మార్కులు సాధించారు. ఇక జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470 మార్కులకు టి.సలోమి 461, నాగవల్లి గంగోత్రి 460, మేఘన 458, కృష్ణ మనోహర్ 456 మార్కులు సాధించారని తెలిపారు. ఇక జూనియర్ ఇంటర్ సీఈసీలో 500 మార్కులకు వి.శృతి 470, రమ్యశ్రీ 458, డి.భావన శ్రీ 451 మార్కులు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, అధ్యాపక బృందాన్ని ఆ కళాశాల కరస్పాండెంట్ నందిగం వెంకట సీతారామయ్య, ప్రిన్సిపాల్ ఏఎస్ రాజేశ్వరి అభినందించారు.

36 మంది గ్రామ వలంటీర్ల రాజీనామా

దేవరపల్లి: పింఛన్ల పంపిణీ విధుల నుంచి ఎన్నికల కమిషన్ తమను దూరం పెట్టడాన్ని నిరసిస్తూ గోపాలపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గ్రామ వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం దేవరపల్లిలోని మూడు గ్రామ సచివాలయాల పరిధిలోని 36 మంది గ్రామ వలంటీర్లు రాజీనామా చేశారు. వారు తమ రాజీనామా పత్రాలను గ్రామ సచివాలయ కార్యదర్శి ఎన్.రవికిషోర్‌కు అందజేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజుకు అందజేసినట్టు రవికిషోర్ తెలిపారు.